క్లుప్తంగా

ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే



మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

మానకొండూర్: మానకొండూర్‌లో ఆదివారం పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎమ్మెల్సీగా మద్దతివ్వాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి అన్నారు. రాజకీయం వంశపారపర్యం కాదని, పెనుమార్పులు రావాలని. ప్రపంచంలో యువకులు ఎక్కువగా ఉన్న దేశం మనదేనని అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావొచ్చు, రాక పోవచ్చు కానీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఉద్యోగ కల్పనకు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ఏటా జాబ్ క్యాలెండర్ అమలుకు పోరాడుతానన్నారు. పాతకాలపు లైబ్రరీలను ఈ–లైబ్రరీలుగా మార్చుకోవాల్సిన అవసరముందని. కరీంనగర్‌లో ఉచిత టెట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని, మిగతా జిల్లాల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పోలీసు ఉద్యోగం సాధించేందుకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, నిరుద్యోగులకు అండగా ఉంటానన్నారు. ముందుగా మండల కేంద్రంలో భారీగాబైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెండ్యాల రాంరెడ్డి, శ్యాంసుందర్,గోశెట్టి సత్యనారాయణ, తదితరులున్నారు.

క్రీడా పోటీలను వినియోగించుకోవాలి



బహుమతులు ప్రదానం చేస్తున్న చంద్రారెడ్డి

గన్నేరువరం: క్రీడా పోటీలను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీమానసాదేవి ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి అన్నారు. నెహ్రూ యువకేంద్రం, యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గన్నేరువరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, పరుగు పందెం, షాట్‌పుట్ పోటీలు నిర్వహించగా సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీలో గన్నేరువరం, వాలీబాల్‌లో ఇల్లంతకుంట మండలం రేపాక జట్లు గెలుపొందగా చంద్రారెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీఈటీ నరహరి ప్రశాంత్, యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యుడు అనిల్‌రెడ్డి, రేపాక బాబు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



కేజీబీవీ ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

జమ్మికుంట: సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం, ఉద్యోగ భద్రత పీడీఎస్‌యూజిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కేజీబీవీ ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన చేపట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు, కేజీబీవీల్లో విధులు చేస్తున్నవారి సమ్మెతో విద్యా వ్యవస్థ, విద్యార్థులపై ప్రభావం చూపుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ మాట మరిచిపోయిందన్నారు. ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రామ్ చరణ్, నార్ల అకాశ్, నార్ల శ్రీజస్, సన్నీ, విద్యార్థిని తల్లితండ్రులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

హుజూరాబాద్: జిల్లా కేంద్రంలో నిర్వహించే మాదిగల ఐక్య సంక్షేమ సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్ సారయ్య ఆదివారం ప్రకటనలో పిలుపునిచ్చారు. జాతి ఐక్యతను చాటుకొని భవిష్యత్‌లో అభివృద్ధి దిశగా కలిసి ముందుకు సాగాలని కోరారు. పార్టీలు, సంఘాలకు అతీతంగా జాతి మొత్తాన్ని ఒకే వేదిక మీదకు తీసుకురావాలనే ఉద్దేశంతో సమావేశం నిర్వహించనున్నామని, మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే పరామర్శ

చొప్పదండి: కాంగ్రెస్ చొప్పదండి పట్టణ అధ్యక్షుడు నిజాపురం చందు తండ్రి శంకరయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం పట్టణ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించాడు. మున్సిపల్ చైర్మన్ నీరజ, మార్కెట్ చైర్మన్ మహేశ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజేశం, గంగయ్యగౌడ్, అశోక్, తిరుపతి, కృష్ణహరి, సుధాకర్‌గౌడ్, రాములు, స్వప్న, చందు, రాజేందర్‌రెడ్డి, రమేష్, శ్రీకాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపయోగంగా కనగర్తి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం



సిరిసేడులో ధ్వంసమైన రెయిలింగ్

ప్రారంభానికి ముందే శిథిలం

- మూడేళ్ల క్రితమే ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం
- ప్రారంభానికి నోచుకోక జీపీల్లోనే ఆరోగ్య సేవలు
- భవనాలు శిథిలమవుతున్నా పట్టించుకోని పాలకులు, అధికారులు

ఇల్లందకుంట: గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉపకేంద్రాలపై అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతోంది. రూ.లక్షలు వెచ్చించి కనగర్తి ,సీతంపేట, రాచపల్లి, ఇల్లందకుంట, బూజునూర్ గ్రామాలలో నిర్మించిన భవనాలు మూడేళ్లు గడిచినా అధికారుల, ప్రజాప్రతినిధుల సమన్వయ లోపంతో ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో అద్దె భవనాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నామని సిబ్బంది, రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన భవనాలు శిథిలమవుతున్నా పట్టించుకునే నాథుడే లేక ప్రజాధనం వృథా అవుతుందని ప్రజలు మండిపడుతున్నారు. మండలంలో ఇల్లందకుంట, మల్యాల, సిరిసేడు, సీతంపేట, బూజునూర్, రాచపల్లి గ్రామాల్లో ఆరు ప్రాథమిక ఉప కేంద్రాలకుగాను సీతంపేట, బూజునూర్, రాచపల్లిలో దవాఖానలు నిర్మించారు. సీతంపేట, బూజునూర్ కేంద్రాలకు వైద్యులు ఉండగా రాచపల్లి, మల్యాల, సిరిసేడు కేంద్రాల్లో వైద్యులు లేక రోగులకు ఏఎన్‌ఎంలే వైద్య సేవలు అందిస్తున్నారు. సీతంపేటలో హెల్త్ సబ్‌సెంటర్ పూర్తయి మూడేళ్లు గడిచినాప్రారంభానికి నోచుకోవడం లేదు. భవనం నిర్మించిన స్థల వివాదం కారణంగా కేంద్రాన్ని ప్రారంభించడంలేదని సమస్యను పరిష్కరించి ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మల్యాలలో నిర్మించాల్సిన సబ్‌సెంటర్‌ను అధికారుల నిర్లక్ష్యంతో కనగర్తి గ్రామంలో నిర్మించారు. భవనం నిర్మించి మూడేళ్లు గడిచినా ఎప్పుడు ప్రారంభిస్తారోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మల్యాలలో భవనం లేక గ్రామ పంచాయతీలో నిర్వహిస్తుండగా కనగర్తిలో భవనం ఉండి కూడా గ్రామపంచాయతీలోనే రోగులకు సేవలు అందిస్తున్నారు. కాలనీలోని ఇళ్ల మురుగునీరు దవాఖాన చుట్టూ చేరి దుర్గంధం వెదజల్లుతోంది. ఆరోగ్య కేంద్రం కాస్త అనారోగ్య కేంద్రంగా మారి దోమలు, ఈగలు, పశువులకు ఆవాసంగా మారింది. మెట్లు ధ్వంసమయ్యాయి, భవనం శిథిలావస్థకు చేరుతోంది. సిరిసేడులో భవనం ప్రారంభించిన కొద్దికాలానికే కిటికీలు, తలుపులు, స్టీల్ రెయిలింగ్స్ నాణ్యతా లోపంతో ఎక్కడికక్కడ విరిగిపోయాయి. ఇల్లందకుంట, రాచపల్లి, బూజునూర్ సబ్ సెంటర్లలో అధికారికంగా ప్రారంభించకున్న తాత్కాలిక భవనాల్లోనే ఏఎన్‌ఎంలు, ఆశాలు రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. దీంతో మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా

కనగర్తి, సీతంపేట ఆరోగ్య ఉపకేంద్రాలు పూర్తయినా పశువులకు ఆవాసాలుగా, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నాయి. మౌలిక వసతులు లేక అరకొర సౌకర్యాలతో ఏళ్లుగా అద్దె భవనాల్లోనే దవాఖానలు కొనసాగుతున్నాయి. నిర్మించిన ఆరోగ్య కేంద్రాలను పట్టించుకునే నాథుడు లేకపోవడంతో ప్రజా ధనం వృథా అవుతోందని ప్రజలు మండిపడుతున్నారు. ఇల్లందకుంటలో ఏఎన్‌ఎం పోస్టు, మల్యాలలో 2, బూజునూర్‌లో 1 పోస్టు ఖాళీగా ఉన్నాయి. అలాగే ఆశా వర్కర్ కూడా లేదు. 12 మంది ఏఎన్‌ఎంలకు 5 ఖాళీగా ఉన్నాయి. రాచపల్లిలో స్టాఫ్‌నర్స్ పోస్టు ఖాళీగా ఉంది.



సీతంపేటలో ప్రారంభానికి నోచుకోని దవాఖాన

శిథిలమవుతున్నాయి..



ఆరోగ్య ఉపకేంద్రాలు నిర్మించి ఏళ్లు గడుస్తున్నాయి. ప్రారంభానికి ముందే భవనాలు శిథిలమవుతున్నాయి. ఇప్పటికైనా వైద్యశాఖ అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వీడాలి. దవాఖానలను ప్రారంభించి మౌలిక వసతులు కల్పించాలి.

– రామంచ సంపత్, కనగర్తి

వసతులు కల్పించాలి



కొత్త ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి. నిర్మాణం పూర్తయిన ప్రారంభానికి నోచుకోకపోవడం అధికారులు, పాలకుల సమన్వయ లోపం. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

– మాదారపు రత్నాకర్, సామాజిక కార్యకర్త



వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి, సతీమణి అనురాధ

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

తిమ్మాపూర్: ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్‌ఎండీకాలనీలోని అరుంధతి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని ఎమ్మెల్యే సతీమణి కవ్వంపల్లి అనూరాధ పేర్కొన్నారు. పాస్టర్ తియోతి జయరాజ్, రెడ్డిమల్ల ప్రసాద్, ప్రిన్స్ వెస్లీ, మామిడి మంజుల అనిల్, కె.రోజిలిన బెన్ హర్, కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు రమణారెడ్డి, బస్వాగౌడ్, ఉపేందర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, బి.రాఘవరెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వెంకట రమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు. సీఎస్‌ఐ చర్చ్ కమిటీ సభ్యులు కె.బెన్ హర్, లాజరస్, దేవ ఆశీర్వాదం, జి.పరంజ్యోతి, జ్యోతిఆర్నాల్డ్, రోజ్‌లిన, లిల్లీ ప్రసాద్, సన్నీ, రేఖా తదితరులు అతిథులను సన్మానించారు. సీఎస్‌ఐ ఆధ్వర్యంలో సండే స్కూల్ విద్యార్థుల నృత్యాలు, పాటలు, యువతీ యువకులు పాడిన గీతాలు అలరించాయి.



దుస్తులు పంపిణీ చేస్తున్న పాస్టర్ జాషువా

పేద మహిళలకు బట్టల పంపిణీ

జమ్మికుంట: మున్సిపల్ పరిధి హనుమండ్లపల్లిలోని బెరాక బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ తాళ్లపల్లి జాషువా ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని వితంతు, పేద మహిళలకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన యనోశ్, నోయల్, కిరణ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధి మారుతినగర్‌లోని చర్చిలో కరుణాపురం పాస్టర్ జోజిపాల్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు ఇల్లందుల భద్రయ్య, వరికొప్పుల కొండయ్య, వీరారపు రామనాథం, ఎర్ర సారయ్య, గుల్లి కుమార్, మొలుగూరి మొగిలి, పెద్ద మల్లయ్య, మహేశ్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న అయ్యప్ప స్వాములు

తిమ్మాపూర్: మండలంలోని పొరండ్లలో కన్నెస్వామి తోడెంగ రాజు ఇంట్లో మెట్ల పూజ అర్చకులు కలకుంట్ల శ్రీనివాస్ చారి, శేషాచారి, శ్రీధరాచారి గురుస్వాములు మల్లారెడ్డి, గంగారెడ్డి, అంజిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మెట్ల పూజ ఘనంగా నిర్వహించారు. ఎల్లన్న భజన మండలి, స్వాములు పాటలతో హోరెత్తించారు. అనంతరం పడునెట్టాంబడి పూజ, అన్నప్రసాదం గావించి రాజు కుటుంబానికి దీవెనలు అందించారు.

హామీలు నెరవేర్చాలి

సైదాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కోసం నిరుపేదలు ఎదురు చూస్తున్నారని, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, రేషన్ కార్డులు పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీటీసీ సంతోష్, శ్రీనివాస్, సతీశ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆర్థికసాయం**

చొప్పదండి: చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుడు కొలిమికుంట గ్రామానికి చెందిన చీకట్ల నర్సయ్య కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి సొసైటి తరుపున ఆదివారం 15 వేయిల రూపాయల ఆర్థిక సహాయం అందించాడు.కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు ముద్దం మహేశ్‌గౌడ్, డైరెక్టర్ సత్తు నర్సయ్య, సత్తు తిరుపతి, కార్యదర్శి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

◆ **బీమా సొమ్ము అందజేత**

శంకరపట్నం: మండలంలోని తాడికల్ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు గార్గేయ అనిల్‌కుమార్ ఇటీవల మృతిచెందాడు. ఆదివారం ఆయన తల్లికి బీమా సొమ్మును సంఘం చైర్మన్ రాజిరెడ్డి అందజేశారు. సంఘం సభ్యుడు అనిల్‌కుమార్ అనారోగ్యంతో మృతిచెందగా రూ.60 వేల బీమా మంజూరైంది. నామిని తల్లి సుశీలకు చెక్కును అందించారు. శ్రీనివాస్, సంపత్,ఎల్లయ్య, కుమారస్వామి, మొగిలయ్య,చంద్రమౌళి, ఆనందరెడ్డి, సారయ్య, రమేశ్,రఫీ పాల్గొన్నారు.

◆ **నిత్యావసర సరుకుల పంపిణీ**

చొప్పదండి: గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం చొప్పదండిలో ముప్పై కుటుంబాలకు నిత్యావసర సరుకులను ట్రస్టు ప్రాజక్టు డైరెక్టర్ జోగు పొలు, మాజీ ఎంపీపీ వొల్లాల కృష్ణహరిలు పంపిణీ చేశారు. ట్రస్టులో సభ్యత్వం తీసుకున్న ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులతో పాటు, నెలనెలా వెయ్యి రూపాయల పెన్షన్ ఇస్తున్నామని పొలు పేర్కొన్నారు. కార్యక్రమంలో తుకారం, కట్ల నాగరాజు, మారంపల్లి నాగభూషణం,అనుమల్ల రాజు, దూస కైలాసపతి, ఎలిగేటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

◆ **మౌలిక వసతుల కల్పనకు కృషి**

సైదాపూర్: గ్రామాల్లో తన దృష్టికివచ్చిన ప్రతిసమస్యను పరిస్తానని, గ్రామాల్లో మౌలిక వసతుల నిర్మాణానికి కృషి చేస్తానని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రె స్ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌బాబు అన్నారు. ఆదివారం హుజూరాబాద్ మండలంలోని జూపాకలో రూ.25 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ **గాలన్న ప్రజా నాయకుడు**

సైదాపూర్: చొప్పదండి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకురాలు బొడిగె శోభక్క భర్త బొడిగె గాలన్న ప్రజా నాయకుడని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో గాలన్న వర్ధంతి సభలో సతీశ్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి పాల్గొన్నారు. గాలన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వెన్నంపల్లి సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీవైస్ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శంకర్‌నాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు, గోపాల్‌రెడ్డి, నెల్లి శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

◆ **26న రౌండ్ టేబుల్ సమావేశం**

సైదాపూర్: మండలం కేంద్రంలోని డీపెప్ పాఠశాలలో 26న నిర్వహించే మండల స్థాయి ఎమ్మార్పీఎస్ రౌండ్ టేబుల్ సమావేశాన్ని మండలంలోని మాదిగ మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ, ఎమ్మార్పీఎస్ నాయకుడు పొడిశెట్టి వెంకట్రాజం కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమానికి మండలంలోని మాదిగ మేధావులు, మాజీ ప్రజాప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో మాజరు కావాలని ఆయన కోరారు.

◆ **కృష్ణయ్యను కలిసిన నాయకులు**

కరీంనగర్: రాజ్యసభ ఎంపీగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్.కృష్ణయ్యను ఆదివారం బీసీ భవన్‌లో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. రాజ్యసభ సభ్యుడిగా కృష్ణయ్యకు అవకాశం కల్పించినందుకు ప్రధానమంత్రి మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఉద్యమం కీలక దశకు చేరుకున్నదని వివరించారు.

◆ **పరుపులు అందజేత**

కరీంనగర్: నగరంలోని ప్రభుత్వ వికలాంగుల, వృద్ధాశ్రమం, బాలసదన్‌లకు గంగాధర మండలం మంగపేట పంచాయతీ కార్యదర్శి మల్యాల అఖిల్ ఆదివారం 52 పరుపులు అందజేశారు. డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, గంగాధర మండల పంచాయతీ అధికారి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కొత్తపల్లి ఈ–పంచాయితీ ఆపరేటర్ అబ్దుల్ రహీం పండ్లు పంపిణీ చేశారు.

◆ **'నరసింహ వృత్తాంతం' గ్రంథం ఆవిష్కరణ**

కరీంనగర్‌కల్చరల్: కవి కండ్లకుంట నరసింహమూర్తి రచించిన 'నరసింహవృత్తాంతం' పుస్తకాన్ని ప్రవచన కర్త సాతులూరి గోపాలకృష్ణమాచార్య ఆదివారం యజ్ఞవరాహక్షేత్రంలో ఆవిష్కరించారు. నరసింహస్వామి వైభవాన్ని మంత్రార్థాలను అందరికీ సులభంగా అందించడం రచయిత గొప్పతనం అని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు పి.జ్యోతి మాట్లాడుతూ చాలా మహిమలు, విశేషాలు అన్నీ క్రోడీకరించి పరిశోధన గ్రంథంలో ఉంచారని తెలిపారు.

◆ **క్రీడాపోటీలు**

కరీంనగర్‌స్పోర్ట్స్: నగరంలోని మంకమ్మతోటలోగల పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ఆదివారం వార్షిక క్రీడోత్సవాలు ఉత్సాహంగా జరిగాయి. ఫామ్ జామ్ ఫ్యామిలీ ఫన్ పేరుతో నిర్వహించిన పోటీలను విద్యాసంస్థల అధినేత ఇనుగంటి ప్రసాదరావు ప్రారంభించారు.



రామడుగు: మండలంలోని వెదిర గ్రామం శ్రీసాయినగర్‌కాలనీ ప్రధాన రోడ్డు వెంబడి మురుగు నీటి కాలువలో సిల్ట్ పేరుకుపోవడంతో ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి నిల్వతో దుర్వాసన భరించలేకపోతున్నామని, దోమలు వృద్ధి చెందుతున్నాయని రోగాలబారిన పడుతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని, ఇకనైనా మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రావణ్‌కుమార్, ఎంపీవో, రామడుగు, సెల్ నంబర్: 92912 41882

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో 2005-06 పదో తరగతి విద్యార్థులు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005–06 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, యోగక్షేమాలు తెలుసుకుంటూ చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా చదువు చెప్పిన ఉపాధ్యాయులు రామస్వామి, శ్యాంసుందర్, సుధాకర్, రామచంద్రరెడ్డి, లక్ష్మణ్‌రావు, రాజేశ్‌కుమార్, పవన్‌కుమార్, లత, భాగ్యలక్ష్మి, పీడీ రాజిరెడ్డిని సన్మానించారు.

తిమ్మాపూర్: మండలంలోని రేణిగుంట టోల్‌గేట్ సమీపంలోని మన ఫాంలో కరీంనగర్ తేజ హైస్కూల్ 2001–02 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవేందర్, టీచర్లు పర్శరాం, మంగళ, జ్యోతి, రమేశ్, రాజశేఖర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో 2001-02 విద్యార్థులు

తిమ్మాపూర్‌లో మెగా వైద్య శిబిరం

తిమ్మాపూర్: కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో తిమ్మాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాదన వీరశేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైద్య శిబిరాలతో అనారోగ్య సమస్యలు తెలుసుకొని చికిత్స చేయించుకునే అవకాశం ఉంటుందని, గ్రామీణ ప్రజల కోసం మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. 261 మందికి కార్డియాలజిస్ట్ అనీష్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ దిలీప్‌రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ వేణుగోపాల్, జనరల్ ఫిజీషియన్ నాగరాజు షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు చేశారు. మెడికవర్ ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తక్కిటి రవీందర్‌రెడ్డి, మాతంగి శంకర్, కిరణ్, మాదన వీరయ్య, సంతోష్, శ్రీనివాస్, పోలు రమేశ్, రాము, నగునూరి శ్రీనివాస్, గొకిడి లక్ష్మారెడ్డి, అడిచెర్ల తిరుపతి, మహేందర్, వడ్లకొండ సాయికిరణ్, గంకిడి బాపురెడ్డి, జక్కోజు రమేశ్, సురేష్, శ్రీరామోజు శ్రీనివాస్, దుండే వీరశేఖర్, సతీష్, తమ్మినవేని కిరణ్‌యాదవ్, చిలుకూరి అని ల్, పైడిపల్లి రమేశ్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, మనోజ్, సంతోష్ పాల్గొన్నారు.



పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

'అమిత్‌షా వ్యాఖ్యలు రాజ్యాంగ మనుగడకు ప్రమాదం'



మాట్లాడుతున్న వాసు వడ్లూరి, నాయకులు

హుజూరాబాద్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌పై వ్యంగ్యంగా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తీరును జేడీఎస్ జనతాదళ్ (సెక్యూలర్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి తీవ్రంగా ఖండించారు. ఆదివారం పట్టణంలో మాట్లాడారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు అనుభవిస్తూనే అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ మనుగడకు ప్రమాదమని, అవమానించిన పార్టీలకు పుట్టగతులు ఉండవని అమిత్‌షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధిష్టానం అమిత్‌షాను వెంటనే సస్పెండ్ చేయాలని, కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలన్నారు. ఎస్‌ఎస్‌బీఎం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోడారి సమ్మయ్య, బీసీ సీనియర్ నాయకులు సందేలా వెంకన్న, రామ్ సారయ్య, కొమురయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డం వెంకటస్వామికి నివాళి



హుజూరాబాద్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం వెంకటస్వామి వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ ఏర్పాటుకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. పట్టణ అధ్యక్షుడు సొల్లుబాబు, నాయకులు కొలిపాక సారయ్య, సొల్లు దశరథం, అప్పల రఘుపతి, సొల్లు మహేందర్, గడ్డం దయాక్, రమేశ్, జీవన్, దాట్ల ప్రభాకర్, చౌదరి స్వామి, సొల్లు సునీత పాల్గొన్నారు.

ఇల్లందకుంట: ఇల్లందకుంటలో పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు అధ్యక్షతన గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేశ్, పైడిపెల్లి దేవేందర్, గుండ్ల వెంకన్న, రాజేందర్, సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, కిరణ్, పెద్ది కుమార్, రాజబాబు, కొమురయ్య, రాజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.